మణుగూరు టౌన్: పాస్టర్ల సమ్మేళనంలో మాట్లాడుతున్న రేగా కాంతారావు

మణుగూరు టౌన్: రేగా కాంతారావును సన్మానించిన పాస్టర్లు

అశ్వాపురం: పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న అమరేందర్

మణుగూరు టౌన్: పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న రేగా

సంక్షేమమే ధ్యేయం

మణుగూరు టౌన్, నవంబర్ 28: రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులోని ముత్యాలమ్మ నగర్ పంచాయతీలో పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధికి అనేక కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్ని మతాల పండుగలకు పెద్ద పీట వేసిందన్నారు. ఆయనను పాస్టర్లు శాలువాలతో సన్మానించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిక

అశ్వాపురం, నవంబర్ 28: మండలంలోని మల్లెల మడుగులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతోపాటు 15 కుటుంబాల వారు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

మణుగూరు టౌన్, నవంబర్ 28: గుండాల మండలానికి చెందిన 25 కుటుంబాల వారు మంగళవారం రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మణుగూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

విస్తృత ప్రచారం

అశ్వాపురం, నవంబర్ 28: మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కోడి అమరేందర్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో కోడి కృష్ణవేణి, చా వా వీరరాఘవులు, మామిడి శ్రీనివాస్, పున్నారావు, హుస్సేన్, వేణు, దాసు, కోడి గంగన్న, మధు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, నవంబర్ 28: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, పార్టీ నాయకుడు రామకొండారెడ్డి ఆధ్వర్యంలో యూత్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

కరకగూడెం, నవంబర్ 28: మండలంలోని గొల్లగూడెంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మలకం వెంకటేశ్వర్లు, గుడ్ల రంజిత్ కుమార్, చేను సాంబయ్య, సుతారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 28: సింగరేణి ఏరియాలోని కొండాపురం భూగర్భ గనిలో టీబీజీకేఎస్ నాయకులు ప్రచారం చేశారు. నాగెళ్లి వెంకట్, సురేష్, బండారి పవన్, హజీజ్, రాజేష్, రమేష్, మునిగెల నాగేశ్వరరావు, సతీష్‌కుమార్, అజ్మీరా అశోక్, ప్రసన్న, ప్రవీణ్, అజ్మీరా వెంకటేశ్వర్లు, నవీన్, జహీర్, మహేష్, హుస్సేన్, బానోత్ కృష్ణ, ప్రమ్‌కుమార్, రవితేజ పాల్గొన్నారు.

బూర్గంపహాడ్: లక్ష్మీపురంలో బైక్ ర్యాలీ

కరకగూడెం: గొల్లగూడెంలో ఇంటింటి ప్రచారం

అశ్వాపురం: మల్లెలమడుగులో ప్రచారం చేస్తున్న నాయకులు

మణుగూరు టౌన్: పార్టీలో చేరిన వారితో రేగా కాంతారావు

మణుగూరు టౌన్: కార్మికులకు కరపత్రాలు పంచుతున్న నాయకులు

పినపాక: ప్రచారం చేస్తున్న నాయకులు

జెన్కో క్రీడల్లో ఏడోదశ క్రీడాకారుల ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న సీఈ, అధికారులు

పాల్వంచ, నవంబర్ 28 : టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ టేబుల్ టెన్నిస్ ఉమెన్ గేమ్స్ శ్రీశైలం హైడెల్ స్టేషన్‌లో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని హైడల్, థర్మల్ స్టేషన్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కేటీపీఎస్ ఏడోదశ మహిళా జట్టు ప్రతిభ చాటారు. శ్యామ్యూల్, కృష్ణ, విద్యాసాగర్, కేవీ రమణ, మహిళల జట్టులో శ్యామ్యూల్, పావని ప్రతిభ చాటారు. వారిని సీఈ వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఎస్ఎన్ఎస్ శేఖర్ అభినందించారు.

ఈత పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డితో ఛత్రపతినాథ్

చుంచుపల్లి, నవంబర్ 28 : మండలంలోని ధన్బాద్‌లో ఉన్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పతకాలు సాధించాడు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఛత్రపతినాథ్ ఈ నెల 24-27 తేదీల్లో హైదరాబాద్ జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. ఈ పోటీల్లో 50 ఫ్రీ స్టైయిల్, 100 ఫ్రీ స్టైల్, 200 బ్యాక్ స్ట్రోక్ మూడు విభాగాల్లో పాల్గొని కాంస్య పతకాలు సాధించాడు. అతడిని మంగళవారం ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి. ఉపాధ్యాయులు అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

కొణిజర్ల, నవంబర్ 28 : బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం చివరిరోజు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్28 : వైరాలోని 1,2 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపు కాంక్షిస్తూ మంగళవారం భారీ ప్రదర్శన, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మరికంటి డేడికుమారి, శివ, శివరామలింగేశ్వర్, వల్లెపు రాము, బత్తుల లింగారావు, బత్తుల ఫణి, వెంకటేశ్వర్లు, వేముల రవి, బుజ్జి, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్, నవంబర్28 : వైరా మండలం కేజీ సిరిపురం గారమంలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మోటరు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కామినేని శ్రీనివాసరావు, నంబూరి కనకదుర్గ, మట్టూరి కృష్ణారావు, పరుచూరి రామారావు, శ్రీనివాసరావు, ఐనాల కనకరత్నం, వాసిరెడ్డి రవి, తన్నీరు నాగేశ్వరరావు, పుచ్చకాయల బాబు, మోరంపూడి బాబు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, సత్యనారాయణ, పాటిబండ్ల శ్రీనివాసరావు, బొడ్డు రంగా, నాగేశ్వరరావు, కోడూరి క్రాంతికుమార్, తుమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, నవంబర్28 : బీఆర్ఎస్ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కామేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఊట్కూర్ గ్రామంలో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొనకంచి శంకర్, బట్టు శంకర్‌నాయక్, షేక్ సలీం, ఏపూరి పాపారావు, నల్లమోతు సుధాకర్, ఈసం పాపారావు, హన్మంతరావు, అంచిని నర్సింహారావు, గుడిమట్ల వెంకటేశ్వర్లు, జర్పల భగవాన్ నాయక్, రామోజీనాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, నవంబర్ 28 : ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. మండలంలోని 41గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ వెళ్లి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊర్లలో తిరుగుతున్నంతసేపు ప్రచార రథానికి ప్రజలు అడుగడుగునా జననీరాజనం పలికారు. బీఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ, పోలింగ్ బూత్ కమిటీల ఆధ్వర్యంలో ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలోనే కారేపల్లి మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఉంటుందని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.